APTEL/2009/29308

స్నేహిత ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

గురువారం 10-10- 2024

సంపుటి : 15 | సంచిక : 340 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4

https://expresstelugudaily.com expresstelugudaily

## దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

### వెల్లడించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ.. ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ కింద మరో 600 బస్సులను అదనంగా నడిపిస్తున్నామన్నారు. అయితే స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉంటాయని సజ్జనార్ స్పష్టం చేశారు. రిటర్న్ జర్నీలో ఖాళీగా బస్సులు రావాల్సి ఉంటుందని.. అందుకే కొంత ఛార్జీలు పెంచడం జరిగిందని సజ్జనార్ వివరించారు. ఇప్పటికే కొన్ని బస్సులు నడుస్తున్నాయని.. గురువారం నుంచి మొత్తం బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అయితే, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ జర్నీ చేసే మహిళలు తప్పకుండా తమ ఆధార్ కార్డు చూపించాలని స్పష్టం చేశారు. కార్డు చూపించకుండా ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. దసరా సందర్భంగా నగరంలోని ప్రజలు తమ తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు.



# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

## వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది

- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- కొలివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డిఎస్సీ నియాక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా మిగతా 2లో..

సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు.

## దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా

# కన్నుమూత



దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. ముంబయిలోని బ్రీచ్ క్యాండి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తను టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రతన్ టాటా మరణవార్త తెలిసిన వెంటనే బ్రీచ్ క్యాండి ఆసుపత్రికి రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వెళ్లారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 1937 డిసెంబర్ 28న ముంబయిలో నావల్ టాటా– సోనీ టాటా దంపతులకు జన్మించిన రతన్ టాటా.. 1962లో కార్నెల్ యూనివర్సిటీ నుంచి మిగతా 2లో..

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

### హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు.. మండిపడ్డ ప్రధాని మోడీ



**ముంబయి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ. 7,600 కోట్ల మిగతా 2లో..

## మండలి చీఫ్‌విప్‌గా పట్నం బాధ్యతలు స్వీకరణ

### అభినందనలు తెలిపిన పలువురు నేతలు



2లో



2లో

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

### ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన

ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు

## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం



### దానినే విస్మరించిన గత ప్రభుత్వం

### డిఎస్సీని అడ్డుకునేందుకు అనేక యత్నాలు

### ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో భట్టి

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించాలనే మిగతా 2లో..

## ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

### హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో.. రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పొగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా




వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? మిగతా 2లో..

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com

Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..



## సామాజిక సేవకర్త ఎం.ఏ హకీం

# సేవలు మరువలేనివి

### మిత్రుడిని ఘనంగా సన్మానించిన దోస్తులు



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కులం,మతం అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆపద సమయంలో ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు, సామాజిక సేవమూర్తి,పేదల పెన్నిధి ఉమ్మడి కోటగిరి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు,సామాజిక సేవామూర్తి ఎం.ఏ హకీమ్ సేవాకార్యక్రమాలు మరువలేనివని ఆయన క్లాస్మేట్ మిత్రులు కొనియాడారు.బుధవారం పోతంగల్ మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ వద్ద ఉన్న నాగయ్య కాంప్లెక్స్ ఆవరణంలో ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.ఏ హకీంని ఆయన క్లాస్మేంట్ మిత్రులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మిత్రులు మాట్లాడుతూ.ఉన్నదాంట్లో ఎంతో కొంత పేదలకు పంచుతూ ప్రజాసేవ చేస్తున్న సహృదయులు,సేవా మూర్తి ఎం.ఏ హకీం సేవలు యువతకు ఆదర్శమని కొనియాడారు.పేద ప్రజలకు,ఆపదలో ఉన్నవారికి కుల,మత అనే తారతమ్యాలు లేకుండా సేవ చేయడం అనేది ఎం.ఏ హకీం కి దేవుడిచ్చిన ఒక వరమని కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎం.ఏ హకీం మాట్లాడుతూ..టిడిపితో తన రాజకీయ ప్రస్థానం మొదలై కాంగ్రెస్ పార్టీలో నిర్విరామంగా కొనసాగుతున్నానని.ఉన్న దాంట్లో కొందరికి సేవ చేస్తున్నానని.కానీ కొందరు వారి స్వార్థ రాజకీయ కోసం మంచి చేసే వారిని కూడా అభినందిం చకపోయినా పర్లేదు కానీ ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు.తనకు మతం,కులం అని తేడా ఉండదని,తనకు తెలిసిన మత,కులం ఈ సృష్టిలో ఒక మగ ఒక ఆడ అని మాత్రమేనని,ఈ లోకంలో మనిషికి మనిషే తోడుగా నిలవాలని ఆకాంక్షించారు.స్వార్థ రాజకీయాలు చేసే వ్యక్తులు కులం,మతం అని కుంపటి రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నా బాల్య మిత్రులు నన్ను సన్మానం చేయడం తన జీవితంలో ఈ క్షణాలు మర్చిపోలేని విషయమని కొరియాడారు.ఈ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా ఈ సందర్భంగా అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై భీమ్రావు, దళిత అవార్డు గ్రహీత నాగయ్య, కాంగ్రెస్ పార్టీ పోతంగల్ మండల అధ్యక్షులు పుప్పాల శంకర్,రిటైర్డ్ డిఈ కిషన్,జల్లపల్లి ఫారం తాజా మాజీ సర్పంచ్ షేరు,డాక్టర్ సజ్జత్, ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ రెడ్డి,సాయిబాబా,ఫిరోజ్,పబ్బ శేఖర్,ఉమ్మడి మండల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# మండలి చీఫ్‌విప్‌గా పట్నం బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ గా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. అసెంబ్లీ సెక్రటరీ నరసింహచార్యులు సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవగా, ఆయన మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ ,ఈర్లపల్లి శంకర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మ్మెల్సీలు కోదండరాం, బల్మూరి వెంకట్, ఎగ్గె మల్లేష్, భాను ప్రకాష్, ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు చెందిన నాయకులు వజ్రేష్ యాదవ్ , చరణ్ కౌశిక్ యాదవ్ , పరమేశ్వర్ రెడ్డి రామ్మోహన్ గౌడ్, రోహిన్ రెడ్డి కొలను హనుమంత్ రెడ్డి, భీమ్ భరత్, పట్నం రినీష్ రెడ్డి, తదితరులు మహేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం



నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొఱివి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక పక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక పక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరని మరోమారు స్పష్టం చేశారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారంభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని మందకృష్ణ విరుచుకుపడ్డారు.

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ పక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ పక్రియ ఆగలేదని అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ పక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం పక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్‌జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ పక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు.

## ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

# దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

బీ-ఆర్క్ డిగ్రీ పట్టా పొందారు. 1975లో హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. తన డిగ్రీ పూర్తి కావడంతో రతన్ టాటా.. 1962లో టాటా గ్రూప్‌లో చేరారు. తొలుత టాటా స్టీల్ సంస్థలో షాప్ ఫ్లోర్‌లో ఉద్యోగిగా పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో, ఎలక్ట్రానిక్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఇక 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన.. టాటా గ్రూప్‌నకు నేతృత్వం వహించారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు రతన్ టాటా ఛైర్మన్‌గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు. 2000లో రతన్ టాటా సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను, 2008లో రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్‌ను ప్రకటించింది.

### రూ.10 వేల కోట్ల నుంచి రూ. లక్షల కోట్ల వరకు..

తొలుత టాటా స్టీల్‌లో చేరిన రతన్ టాటా.. అనంతరం గ్రూప్‌ను అంచెలంచెలుగా ప్రగతి పథంలో పరుగులు పెట్టించారు. అనేక అంకుర సంస్థలను ప్రోత్సహించారు. ఆయన భారత పారిశ్రామిక రంగానికి కొత్త దశ, దిశ చూపించారు. దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలకపాత్ర పోషించారు. 'టాటా' సామ్రాజ్యాన్ని ఎల్లలు దాటించిన వ్యాపార దిగ్గజంగా నిలిచారు. రూ.10 వేల కోట్ల సామ్రాజ్యాన్ని రూ.లక్షల కోట్లకు చేర్చిన ఆయన.. టాటా గ్రూప్ నుంచి రిటైర్మెంట్ తర్వాత అనేక సామాజిక సమస్యలపై దృష్టి సారించారు. ఆ జన్మాంతం దేశమే ముందు అనే సిద్ధాంతాన్ని ఆచరించారు. తన సంపదలో 60-65 శాతం దాతృత్వానికే కేటాయించారు. బిజినెస్ టైకూన్‌గా పిలిచే రతన్ టాటా.. టాటా గ్రూప్‌ను రెండు దశాబ్దాల్లో ఎంతో స్థాయికి తీసుకెళ్లారు. జేఆర్‌డీ టాటా నుంచి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రతన్ టాటా.. గ్రూప్‌లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. ముఖ్యంగా యువ ప్రతిభను ఎంతో ప్రోత్సహించారు. ఇక వ్యాపారంపై పూర్తి నియంత్రణ సాధించే విధంగా చర్యలు చేపట్టారు. టాటా కంపెనీ ప్రపంచ స్థాయి కంపెనీగా ఎదగడంలో ఆయన కృషి అసమాన్యమైనది. 2000లో బ్రిటిష్ కంపెనీ టెట్లీని కొనుగోలు చేసిన ఆయన.. ప్రపంచంలోనే 'టీ' కంపెనీల్లో అతిపెద్ద సంస్థగా రూపొందడంలో కీలక పాత్ర పోషించారు. 2007లో కోరస్ స్టీల్, 2008లో ప్రముఖ లగ్జరీ కార్ల వాహన కంపెనీ జాగ్వార్, ల్యాండ్ రోవర్‌ను సంస్థలో భాగం చేసి టాటాను గ్లోబల్ కంపెనీగా మార్చారు. ఇక టాటా మోటార్స్ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా పూర్తి స్వదేశీ టెక్నాలజీతో రూపొందిన ఇండికా కారును 1998లో రతన్ టాటా మార్కెట్‌కు పరిచయం చేశారు. దీంతో భారత వాహన రంగంలో సెన్సేషనల్‌గా మారింది.

### కరోనాపై పోరుకు రూ.1500 కోట్ల విరాళం

కొవిడ్ సమయంలో దేశం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో టాటా సంస్థ తన విశాల హృదయాన్ని చాటుకుంది. మహమ్మారిపై పోరు కోసం రూ. 1500 కోట్ల భూరి విరాళం ఇస్తున్నట్లు రతన్ టాటా ప్రకటించారు. "అత్యంత కఠినమైన సవాలు మానవాళి ఎదుర్కొంటోంది. ఈ సంక్షోభ సమయంలో కొవిడ్-19పై పోరాటానికి అత్యవసర వనరులను సమకూర్చాల్సి ఉంది. వైరస్ ప్రభావానికి గురైన అన్ని వర్గాలను ఆదుకోవడానికి టాటా ట్రస్టు కట్టుబడి ఉంది. రోగులకు ముందుండి సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కవచాలు, నానాటికీ పెరుగుతున్న రోగులకు కృత్రిమ శ్వాస అందించి తగిన చికిత్స చేయడానికి అవసరమైన పరికరాలు, పరీక్షల సంఖ్య పెంచడానికి అనువైన టెస్టింగ్ కిట్లు, రోగులకు ఆధునిక సౌకర్యాలు అందించడానికి, సాధారణ ప్రజలు, ఆరోగ్య కార్యకర్తలకు అవసరమైన అవగాహన కల్పించడానికి రూ.500 కోట్లు ఖర్చుపెట్టడానికి సిద్ధంగా ఉన్నాం" అని రతన్ టాటా తన ప్రకటనలో స్పష్టంచేశారు.

### భారత్ ఒక దిగ్గజ వ్యాపార వేత్తను కోల్పోయింది: రాష్ట్రపతి

రతన్ టాటా మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. "భారత్ ఒక దిగ్గజ వ్యాపారవేత్తను కోల్పోయింది. ఆయన చేసిన సేవలు ప్రపంచంలోని ఎందరికో స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.

### సంతాపం తెలిపిన ఉపరాష్ట్రపతి

రతన్ టాటా మరణం పట్ల ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంతాపం తెలిపారు. "అత్యున్నత వ్యక్తిని కోల్పోవడం బాధాకరం. ఎంతో మంది పారిశ్రామిక వేత్తలకు ఆయన మార్గదర్శకంగా నిలిచారు" అని ఉపరాష్ట్రపతి అన్నారు.

### రతన్ టాటా దయగల అసాధారణ వేత్త: ప్రధాని మోదీ

రతన్ టాటా మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపారవేత్త. దయగల అసాధారణ వ్యక్తి. భారతదేశంలోని ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వాన్ని అందించారు. ఎంతోమందికి ఆయన ఆప్తుడయ్యారు"అని పేర్కొన్నారు. మెరుగైన సమాజం కోసం ఆయన తనవంతు కృషి చేశారని కొనియాడారు.

### వ్యాపారం.. దాతృత్వంలో శాశ్వత ముద్ర: రాహుల్ గాంధీ

రతన్ టాటా మరణం పట్ల లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంతాపం వ్యక్తం చేశారు. వ్యాపారం, దాతృత్వంలో రతన్ టాటా శాశ్వత ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబానికి, టాటా కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### నిజమైన మానవతావాదిని కోల్పోయాం: సీఎం చంద్రబాబు

రతన్ టాటా మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. "తమదైన దృష్టితో ప్రపంచంపై ముద్రవేసిన కొందరు వ్యక్తుల్లో రతన్ టాటా ఒకరు. మనం ఒక వ్యాపారవేత్తనే కాదు.. నిజమైన మానవతావాదిని కోల్పోయాం. వ్యాపార రంగంలో ఆయన చేసిన కృషి, దాతృత్వశీలిగా జాతి నిర్మాణంలో ఆయన పాత్ర తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. రతన్ టాటాను అభిమానించేవారికి, టాటా గ్రూప్‌నకు తన ప్రగాఢ సానుభూతి" అని చంద్రబాబు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

"భారతదేశం అమూల్యమైన కుమారుడిని కోల్పోయింది. ఆయన లక్షలాది మందికి స్ఫూర్తిదాయకం. దేశ నిర్మాణానికి రతన్ టాటా ఎంతో సహకారం అందించారు" అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

రతన్ టాటా మరణం పట్ల గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సంతాపం వ్యక్తం చేశారు. వ్యాపార రంగంలో అసాధారణమైన సేవలు అందించినట్లు పేర్కొన్నారు.

# అధికారుల అండతో లీగల్ గా దోచేస్తున్నారు...?






- ఇల్లీగల్ దందాను లీగల్‌గా సాగిస్తున్న ఇసుక మాఫియా
- ఇసుక మాఫియా గాళ్ళకు అధికారికంగా దోచిపెడుతున్న అధికారులు?
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తహసీల్దార్ వాయిస్ రికార్డు

**బాన్సువాడ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం లోని మంజీరా నదీ పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలించే మాఫియాకు రెవెన్యూ,పోలీసు అధికారులు ఇసుకను అధికారికంగా దోచిపెడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఓవైపు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని జిల్లా,రాష్ట్ర స్థాయి చెబుతూ వస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారుల తీరు మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా కనిపిస్తుంది. ఉమ్మడి కోటగిరి మండలంలోని పోతంగల్,కోడిచర్ల, కారేగాం,హంగర్గ,సుంకిని గ్రామాల నుండి నిత్యం ఇసుక రవాణా చేస్తున్న అక్రమ ఇసుక మాఫియాకు స్థానిక అధికారులే రెడ్ కార్పెట్ వేసి అధికారికంగా ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇన్నాళ్లు రాత్రుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియాగాళ్లు ఇప్పుడు అధికారుల సహకారంతో కొత్త పంథాలకు తెరలేపుతున్నారు. మంజీరా నది వద్ద ఏకంగా మహారాష్ట్రకు వెళ్లే దారిలోనే మెయిన్ రోడ్డు పక్కనే యాభై నుండి వంద ట్రాక్టర్‌ల ఇసుక డంప్ పోసి ఆపై వాళ్లే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చి దానిని వేలం వేసేలా చేస్తున్నారు. ఇసుక మాఫియా అంతా సిండికేట్ అయ్యి తిరిగి వేళంలో ఆ ఇసుకను వాళ్లే తక్కువ ధరకు దక్కించుకుని రెవెన్యూ అధికారుల వద్ద పర్మిషన్ పొంది సీజ్ చేసిన చోటే వందల ట్రాక్టర్ ల ఇసుక మళ్లీ డంప్ చేసి పర్మిషన్ ఇచ్చిన దానికంటే ఎక్కువ టిప్పర్లతో ఇసుకను అధికారికంగా తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు చెబుతున్న దాని ప్రకారం ఒక్కో టిప్పర్ లో మూడు ట్రాక్టర్ల ఇసుక చొప్పున తరలించాల్సి ఉండగా ఇసుక మాఫియా గాళ్ళు మాత్రం ఒక్కో టిప్పర్ లో 6 నుండి 8 ట్రాక్టర్ల ఇసుకను ఓవర్ లోడ్ తో తరలిస్తున్నారు. ఇంతే కాకుండా ఒక్కో టిప్పర్ లో మూడు ట్రాక్టర్ల ఇసుక చొప్పున రోజుకు పది టిప్పర్ల ఇసుకను తరలించేందుకు అనుమతులు పొంది ఏకంగా ఒక్కో టిప్పర్ లో 6 నుండి 8 ట్రాక్టర్ల ఇసుక ఓవర్ లోడ్ తో 30 నుండి 40 టిప్పర్ల ఇసుకను పట్టపగలు తరలిస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం పై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

## కన్నెత్తి చూడని అధికారులు...?

పోతంగల్ మండలం నుండి గత రెండు నెలలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా మైనింగ్ అధికారులు,జిల్లా స్థాయి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవటం, స్థానిక రెవెన్యూ,పోలీసు శాఖలు ఉన్నతాధికారుల నుండి ఇబ్బంది ఎదురవకుండా నెలకో వాహనాన్ని పట్టుకుని తూతుమంత్రంగా ఫైన్ లు వేసి వదిలేయటంతో ఆయా శాఖల అధికారుల అండదండ లతోనే అక్రమ ఇసుక రవాణా జరుపుతుందనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మంజీరా నది వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినప్పటికీ ఆ చెక్ పోస్ట్ లో తనిఖీలు నామమాత్రంగానే ఉన్నాయని,ఎన్ని టిప్పర్లు, ట్రాక్టర్లు ఓవర్ లోడ్ తో తరలిస్తున్నా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అసలు పట్టించుకోకుండా వదిలేస్తున్నట్లు సమాచారం.దీంతో స్థానిక అధికారులకు జోరుగానే ముడుపులు అందుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే పోతంగల్ మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా జరుగున్నా స్థానిక అధికారులు మాత్రం అటువైపు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. తమవద్ద సిబ్బంది లేరనే సాకుతో అక్రమ ఇసుకను ఆపాల్సిన రెవెన్యూ అధికారులు ఇసుక దంపుల వైపు వెళ్లకుండా అధికారికంగా అక్రమార్కులకు దోచిపెడు తున్నారని ప్రజలు మండి పడుతన్నారు .ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకే సీజ్ చేసిన ఇసుక తరలింపుకు పర్మిషన్ ఇచ్చినా రాత్రి వరకు ఇసుక టిప్పర్లు నడుస్తూనే ఉండటం కోసమెరుపు. పోలీసులు సైతం అన్నీ తెలిసినా ఇసుక ఒక్కటే తమ పనికాదని తమకు ఇంకా చాలా పనులు ఉంటాయని చెబుతూ అక్రమార్కుల కు సహకరిస్తు న్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు.తమవద్ద సిబ్బంది లేకపోవటం వల్ల రాత్రుల్లో ఇసుక రవాణాను ఆపలేకపో తున్నామని తమకు పోలీసుల సహకారం అస్సలు లేదని స్థానిక తహసీల్దార్ చెప్పటం గమనార్హం, మంజీరా నది వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినప్పటికీ పోలీసులు ఆపట్లేదనేది,చెక్పోస్ట్ కు కూత వేటు దూరంలో ఇసుక డంపింగ్ జరుగుతు ంటే పోలీసులు పట్టించుకోవడం లేదనేది తహసీల్దార్ మాటల్లోని ఆంతర్యం,పోతంగల్ తహసీల్దార్ కార్యాలయంలోని ఓ పై స్థాయి అధికారితో పాటు, పోలీసు బాస్ కనుసన్నల్లోనే అక్రమ ఇసుక మాఫియా జరుగుందని అందుకనే అక్రమ ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా జోరుగా కొనసాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇన్నాళ్లు గుట్టుగా అక్రమ ఇసుక దందా చేసిన మాఫియాగాళ్లకు స్థానిక అధికారులు సహకరించి అధికారికంగా వారికి దోచిపెడుతుం డటంతో ఇప్పుడు ఇసుక మాఫియా విషయం రచ్చకెక్కింది.సోషల్ మీడియాలో సైతం పోతంగల్ తహసీల్దార్ వాయిస్ తో ఓ ఆడియో చక్కర్లు కొట్టంటం అక్రమ ఇసుక మాఫియాకు అధికారుల సహకారం పూర్తిగా ఉందనే వార్తలకు బలం చేకూరుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకుని అక్రమ ఇసుక మాఫియాగాళ్లకు సహకరి స్తున్న అధికారులపై చర్యలు తీసుకోవటమే కాకుండా అక్రమార్కుల నుండి మంజీరా నదిని,ఓవర్ లోడ్ తో వచ్చే ఇసుక వాహనాల వల్ల పాడౌతున్న రోడ్లను కాపాడాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



## శ్రీ కొలను భారతి అమ్మవారి ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య మరియు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని శ్రీ కొలనుభారతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు పూజారులు ఆలయం మర్యాదలతో ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ నారపరెడ్డి,క్లస్టర్ లింగస్వామి గౌడ్,తదితరులు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకల్యం అనేది శరీరనికే మానసిక స్థితికి కాదు




**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** 2024-25 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సి ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో కోహిర్ మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ అంగవైకల్యం కలిగి డీఎడ్ విద్యను అభ్యసించి ఇటీవల జరిగిన డిఎస్సి పరీక్షల్లో అర్హత మార్కులు సాధించి ఎస్జీటీ ఉపాధ్యాయునిగా ఎన్నికై అందరికి ఆదర్శంగా నిలిచాడు. అంగవైకల్యం కలిగిన ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయూనిగా ఎంపికైన సందర్భంగా నాగిరెడ్డి పల్లి గ్రామస్తుడు ఉన్నత విద్యావంతుడు అయిన టి.శ్రీనివాస్ బృదం శుభాకాంక్షలు తెలిపి భవిషత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజల తరపున అభినందించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..వైకల్యం అనేది శరీరానికి సంబందించిందని, జీవితంలో అంకితభావం, క్రమశిక్షణ,సమయ విలువ తెలిసిన వారు ఎలాంటి పరీక్షల్లో అర్హత సాధిస్తారని,వైకల్యంపై ఎన్ని అవాకులు చవాకులు పేల్చిన దానిని పట్టించుకోకుండా ముందుకు వెళ్లి రోజుకు ఆరు గంటలు కష్టపడి చదువుకొన్నానని, రాబోయే నోటిఫికేషన్ కోసం విద్యార్థులు ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా చదువు సాగిస్తూ ఒకటికి నాలుగుసార్లు చదువుకున్న అంశాలను రాసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళితే కొలువు సాధించడం సులువని అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలుకోరే ప్రభుత్వం



- తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస చైర్మన్ కాసుల బాలరాజు

**బాన్సువాడ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మార్క్ ఫెడ్ ద్వారా పోతంగల్ సొసైటీ ఆధ్వర్యంలో హెగ్డోలి గ్రామంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు బుధవారము ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సోయాబీన్ పంటకు క్వింటాలుకు రూ.4890 గిట్టుబాటు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్మి లాభం పొందాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని అన్నారు.సాంకేతిక సమస్యతో రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ రాదు అనే సందేహం వద్దని,వీరితో పాటు రెండు లక్షల పైగా ఉన్న రైతులకు రుణమాఫీ కానివారికి ప్రభుత్వం తప్పించుకునే అవకాశం ఉన్న రైతుల మేలు కోసం రెండు లక్షల పైన రుణం తీసుకున్న వారికిఅందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఖజానా ఖాళీ ఉన్నా ధైర్యంగా ముందుకు వచ్చి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు పరిష్కరి స్తున్న ప్రజల మనిషి అని అన్నారు. మూసీ ప్రక్షాళన పై ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని చట్ట ప్రకారం నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చి, వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శాంతేశ్వర్ పటేల్,ఏఎంసీ చైర్మన్ హనుమంతు,ఏవో శ్రీనివాసరావు,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్,మాజీ జడ్పీ కో ఆప్షన్ సిరాజ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు


ఎన్నం హర్షిత్ రెడ్డి ప్రశంస పత్రం అందుకుంటున్న దృశ్యం

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చే నోటు టు డ్రగ్స్ మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు. సోమవారం రోజు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో మనాలిలోని 4250 మీటర్లు కలిగిన మౌంట్ పత్తాల్సుపర్వతాన్ని ఇంటర్నేషనల్ మౌంటైనేర్ వరల్డ్ రికార్డ్ లెంకల మైపాల్ రెడ్డి మరియు దీవి కొండ రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ నుండి సిరికొండ ఎన్నం హర్షత్ రెడ్డి,జీవితం ముద్దు డ్రగ్స్ వద్దు అనే టీంతో పర్వతాన్ని అధిరోహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సే నోటు డ్రగ్స్ అనే నినాదాన్ని ఎంతోమంది యువతకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన అందించే దిశగా పర్వతాన్ని అధిరోహించడం జరిగింది.పర్వతం 4250 మీటర్లు ఎక్కడానికి 12 గంటల సమయం పట్టింది. 48 మంది విద్యార్థులు వెళ్ళగా పదిమంది ఆరోగ్యరీత్యా వెనుకకు తిరిగారు. 38 మంది విద్యార్థులు మౌంట్ పతల్స్ పర్వతానికి ఎక్కి మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అని శ్లోకాలు ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత శ్రీ ముద్దసాని రమేష్ రెడ్డి,జూనియర్ కళాశాలల డీన్ జగన్,మోహన్ రెడ్డి మరియు డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పల్లె శ్యాంసుందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.మరియు సిరికొండలో అన్నం హర్షిత్ రెడ్డి తల్లిదండ్రులు ఎన్నం సత్యవతి ఏన్నం శ్రీనివాస్ సంతోషంతో తెలిపారు.


పర్వతాన్ని ఎక్కిన విద్యార్థులు



## అక్రమ బెల్ట్ షాప్ తొలగించాలని వినతి

**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జహీరాబాద్ నియోజకవర్గ ము స్థానికంగా రైల్వే స్టేషన్ కు సమీపంలో బెల్ట్ షాప్ ఉండటం మూలన రైల్వే స్టేషన్ లో బాగా తాగి ప్రయాణికులను,అదే విదంగా సమీపంలో ఉన్న జనాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అందుకని అట్టి బెల్ట్ షాప్ ను అక్కడి నుండి తరలించాలని,అదే విదంగా పూర్ణ నుండి తిరుపతి బయలుదేరు ఎక్స్ ప్రెస్ రైల్ జహీరాబాద్ వద్ద ఆపాలని అలా ఆపితే జహీరాబాద్ చుట్టు ప్రకల ఉన్న గ్రామంలో తిరుమల భక్తులకు సౌకర్యం ఉంటుందని,అదే విదంగా నిత్యం ఎన్నో పనులమీద బీదర్ ప్రయాణం చెయ్యడానికి వీలు ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ భరతేజ్ కుమార్ జైన్ కు వినతి పత్రం అందించిన జహీరాబాద్ ప్రాంత వసూలు రాములు నేత (మాజీ కౌన్సిలర్), ప్రముఖ కవి డా.పెద్దగొల్ల నారాయణ,మొహమ్మద్ ఫహీం(జయ విజ్ఞాన పట్టణ అధ్యక్షుడు)తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్న యువతి





**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డీఎస్సీ ఫలితాల్లో మెదక్ జిల్లాలోని మూడవ ర్యాంకు సాధించుకున్న మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలానికి చెందిన శ్రావణి అనే యువతి బుధవారం నాడు హైదరా బాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎంతటి స్థాయికి చేరుకోవ డానికి ముఖ్య కారణం తమ తల్లిదండ్రులే అంటూ గర్వంగా చెప్పారు వారి ప్రోత్సాహంతోనే ఇంతటి స్థాయికి చేరుకోగలి గానని ఆమె ధర్మ వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం ఆనందదాయ కమన్నారు.ఆమెను పలువురు ప్రశంసించారు.

## ఉద్యోగం రావడం ఎంతో ఆనందంగా ఉంది



**తాండూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తాండూర్ మండలానికి చెందిన నర్సింలు డీఎస్సీ 2024 ఫలితాలలో ఎస్ఏ ఇంగ్లీష్ ఉద్యోగం సాధించారు, 35 ర్యాంక్ రావడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఇంట్లో కూర్చొని కఠోరమైన శ్రమ చేశానని, చిన్నతనంలోనే మా నాన్న మరణించడం కుటుంబం భారం తన పైన ఉన్నప్పటికీ,ఎంతో కష్టపడి చదివానని నా కష్టానికి ఫలితం దక్కిందని ఆ భగవంతుని కృపతో నాకు ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తోటి స్నేహితులు ఆయనను అభినందించారు.

# రైతులు పండించిన ప్రతి గింజాను కొనుగోలు చేస్తాం



■ ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు

**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్ర ప్రభుత్వం కష్టాల్లో ఉన్న రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు పేర్కొన్నారు.బుధవారం పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్,నాఫెడ్ సహకారంతో విశాల సహకార పరపతి సంఘం పోతంగల్ వారి ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాసుల బాలరాజు మాట్లాడుతూ..రైతులకు అన్ని రంగాలలో అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా సోయా గింజలను క్వింటాల్ 4892 రూపాయలకు కొనుగోలు చేస్తుందన్నారు.రైతులకు అన్నివేళలా మేలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని.ఎన్నికల మేనిఫెస్టో ప్రకారము రెండు లక్షల రుణమాఫీని ఒక ప్రణాళిక ప్రకారం అమలు చేస్తూ రైతుకు జవాబుదారీగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఇదివరకే మహిళలకు అమలు చేసిన ఉచిత బస్సు సౌకర్యం పోరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కాపులోనే రైతుల ధాన్యానికి 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతు సంక్షేమం కోసం 24 గంటల పని చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.గత పాలకుల అస్తవ్యస్త పాలన వల్ల హైదరాబాద్ పట్టణం చిన్నపాటి వర్షానికి అల్లకల్లోలం అవుతుందని.ఆ సమస్యను అధిగమించడానికి సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకువచ్చారని అన్నారు.ఈ హైడ్రాలో ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్క నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు.కానీ కొందరు ప్రతిపక్ష నాయకులు హైడ్రా విషయంపై నానా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రైతుల ప్రతి గింజను అనగా వరి, సోయా ఇతర దినుసులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడంలో వెనకాడదని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్,ఉమ్మడి కోటగిరి మండల ఏ.ఎం.సీ చైర్మన్ హనుమంతు,పోతంగల్ సొసైటీ చైర్మన్ శాంతిశ్వర్ పటేల్,మాజి ఎంపీపీ గంధపు పవన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరడీ గంగాధర్,మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సిరాజ్,ఉమ్మడి మండల ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఏవో శ్రీనివాస్ రావు,ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక సొసైటీ సిబ్బంది కృష్ణ,తరుణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## అగ్గి తెగుళ్లను ఎలా నివారించాలి

■ వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామ డుగు వాణి సందర్శించడం జరిగింది .వాతా వరణంలో అగ్గి తెగులు ఆశించడం గమనించడం జరిగిందని, ఈ తెగులు నివారణకు గాను, ట్రైసైక్లో జోల్ం మాంకోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి,లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.అంతేకాకుండా మరికొన్ని వరి పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు గమనించడం జరిగిందని తెలిపారు.ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ,ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ,ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి రాగి ధాతు శిలీంధ్రనాశిని అనగా కాపర్ హైడ్రాక్సైడ్ 2.0గ్రా. ం (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి దుబ్బు చేసే దశలో ఉన్న వరి పైర్లలో పిచికారి చేయాలనీ,అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ సూచించారు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15–20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య మరియు రైతులు ప్రవీణ్ రెడీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాన్యవర్ కన్షీరాం వర్ధంతి

■ నివాళులు అర్పించిన బీఎస్పీ నాయకులు



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కాబోయే ప్రధానమంత్రి బెహన్ కుమారి మాయవతి ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ మంద ప్రభాకర్ సూచన మేరకు మాన్యవర్ శ్రీ కాన్షిరాం వర్ధంతి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.సభను ఉద్దేశించి మాట్లాడుతూ. .బహుజనలను (బీసీ/3/ఎస్టీ/మైనార్టీ ) లను రాజ్యాధికారంకి తీసుకురావడం ఏకైక లక్ష్యంగా కాన్షిరామ్ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితం చేశారని గుర్తుచేశారు. బహుజనులు ఐక్యంగా మనువాదులను ఓడించాలి అనీ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు,తాండూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ దోరశెట్టి సత్యమూర్తి.మాజీ మైనార్టీ కన్వీనర్ అంజద్ అలీ వికారాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ సువర్ణ తాండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్ యాదవ్,కృష్ణయ్య గౌడ్, గట్టిపల్లి ప్రవీణ్, క్రాంతి కుమార్ ముదిరాజ్, జట్టూర్ వెంకట్ ముదిరాజ్, వికారాబాద్ అసెంబ్లీ నాయకులు గుజ్జరి మహేందర్, బస్వాపూర్ రమేష్,ఉదయ్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ల చెరువు గ్రామంలో మహా అన్నదానం

■ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

నిర్వహించిన బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బుధవారం నాడు శ్రీరామ భజన భక్త మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ,మాదాసు ఉపేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ బిం రెడ్డిశ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అన్నదాన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విగ్రహ కమిటీ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్,ఐతగానీ నాగేశ్వరావు,ముద్రబోయిన సత్యనారాయణ,తమ్మరబోయిన రామారావు,ముద్రబోయిన ఉపేందర్ రావు,కుమ్మరుకుంట్ల రామూర్తి,కుమ్మరికుంట్ల గురవయ్య,తమ్మారబోయిన నారాయణ,పర్వతాల వినయ్ , ఆత్మకూరి ఉదయ్,మల్కలపల్లి రామూర్తి,అంబాలా లింగయ్య, అయితగాని రామ్ గోపాల్,అయితగాని రంగయ్య వార్డు మెంబర్,కత్తి వెంకన్న,గోపే సింహాద్రి,అయితగాని ప్రభాకర్ , ఐతగాని సురేష్,బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడికి ఘన సన్మానం



■ హకీం సేవలపై సర్వత్రా ప్రశంస జల్లులు

**బాన్సువాడ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలానికి చెందిన మాజీ మండల కో ఆప్షన్ మెంబర్, సామాజిక సేవకుడు ఎం ఏ హకీమ్ ను తన తోటి స్నేహితులు, చిన్నప్పటి క్లాస్మేట్ లు ఘనంగా సన్మానించారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఆపద సమయంలో ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు,సామాజిక సేవా మూర్తి ఎం.ఏ హకీమ్ సేవాకార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని ఆయన మిత్రులు కొనియాడారు. బుధవారం పోతంగల్ మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ లోని నాగయ్య కాంప్లెక్స్ ఆవరణంలో ఎం.ఏ హకీం ని ఆయన చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మిత్రులు మాట్లాడుతూ.. తనకు భగవం తుడు ఇచ్చిన దాంట్లో ఎంతో కొంత పేదలకు పంచుతూ సామాజిక సేవ చేస్తున్న ఎం.ఏ హకీం సేవలు యువతకు ఆదర్శమని కొనియాడారు. సామాజిక సేవ చేసే వారి సేవలను గుర్తించి వారిని సన్మానించి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు మరిన్ని సేవలు చేసేందుకు ఆస్కారం ఉంటుం దని ఆయన మిత్రులు అన్నారు. నిస్వార్థంగా హకీమ్ చేస్తున్న సేవలను వారు అభినందించారు.ఈ సందర్భంగా ఎం.ఏ హకీం మాట్లాడుతూ.. టిడిపితో తన రాజకీయ ప్రస్థానం మొదలై కాంగ్రెస్ పార్టీలో నిర్విరామంగా కొనసాగుతున్నానని. ఉన్న దాంట్లో కొందరికి సేవ చేస్తున్నానని.కానీ కొందరు వారి స్వార్థ రాజకీయ కోసం మంచి చేసే వారిని కూడా అభినందించకపోయినా పర్లేదు కానీ ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. తనకు మతం, కులం అని తేడా ఉండదని,తనకు తెలిసిన మతం, కులం ఈ సృష్టిలో ఒక మగ ,ఒక ఆడ అని మాత్ర మేనని,ఈ లోకంలో మనిషికి మనిషే తోడుగా నిలవాలని ఆకాంక్షిం చారు. స్వార్థ రాజకీయాలు చేసే వ్యక్తులు కులం,మతం అని కుంపటి రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. నా బాల్య మిత్రులు నన్ను సన్మానం చేయడం తన జీవితంలో ఈ క్షణాలు మర్చిపోలేని విషయమని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై భీమ్రావు,దళిత అవార్డు గ్రహీత నాగయ్య,కాంగ్రెస్ పార్టీ పోతంగల్ మండల అధ్యక్షులు పుప్పాల శంకర్,రిటైర్డ్ డిఈ కిషన్,జల్లపల్లి ఫారం తాజా మాజీ సర్పంచ్ షేరు,డాక్టర్ సజ్జత్, ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ రెడ్డి,సాయి బాబా,ఫిరోజ్, బీజేపీ నాయకుడు పబ్బ శేఖర్,ఉమ్మడి మండల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## పలు గ్రామాలను సందర్శించి పంటలను పరిశీలించిన ఎడీఏ కే.నూతన్ కుమార్



■ యసంగి పంటలపై రైతులకు సలహాలు సూచనలు

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని జంగి,బి గ్రామములో బుధవారం నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే.నూతన్ కుమార్, మరియు వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ ఆధ్వర్యంలో పత్తి పంటను మరియు యాసంగికి సిద్ధమవుతున్న రైతులతో మాట్లాడటం జరిగింది.ఈ సీజన్లో పత్తి పంటలు వర్షాలు మూడు నాలుగు రోజులు పడినప్పుడు పత్తిలో పోషక లోపాలు కనపడటం జరిగినది ఇందులో ప్రధానంగా మెగ్నీషియం బోరాన్ జింక్ పొటాషియం లోపాలు గమనించడం జరిగింది.దేనికి రైతు సోదరులు ఫార్ములా 4 కానీ ఫార్ములా సిక్స్ కానీ మల్టీకే కానీ 19–19–19 కానీ 13 0 45 కానీ వారానికి ఒక్కసారి కాయలు ఏర్పడే దశలో తప్పనిసరిగా పిచికారీ చేసుకోవాలి.ఆకులు ఎర్రబారి కాయలు మీద మచ్చలు ఏర్పడటం గమనించటం జరిగింది.పైన సూచించిన మందులను తప్పనిసరిగా పిచికారి చేసుకోవాలి. యాసంగి సీజన్లో మన భూములకు అనువైన పంటలను అనగా నువ్వులు మొక్కజొన్న శనగలు జొన్నలు మినుములు కుసుమలు వేసుకున్నట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించగలుగుతారు. దేనికి వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు.

## పాలేరు ఎడమ కాలువ యూటీ పనులను పరిశీలించిన ఐబీ సీఈ విద్యాసాగర్ రావు



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండల పరిధిలోని పాలేరు ఎడమ కాలువకు ఇటీవల కురుసిన వర్షాలకు, వరదలు వచ్చి గండి పడిన విషయం తెలిసిందే దీంతో ఆ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఆదేశాల మేరకు, యుద్ధ ప్రాతిపదికన పగలు,రాత్రి పనులు చేపట్టి ఖమ్మం జిల్లా రైతులకు సాగునీరు అందించారు.గండిని పూడ్చివేసి మిగిలిన యూటీ పనులను,అలాగే కాలువ కట్ట పక్కన నిల్వ ఉన్న నీటిని మోటార్ల ద్వారా కాలువలోకి ఎప్పటికప్పుడు ఎత్తిపోస్తున్నారు. ఈ పనులను ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలిస్తూ పనులను త్వరగా గుత్తేదారుతో చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ మంగ ళంపూడి వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల రుణమాఫీ షరతులు లేకుండా చేయాలి



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు నిబంధనలు లేకుండా వర్తింప చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ,చేశామని గొప్పలు చెప్పుకోవడం కాదని,ఇంకా సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలిపారు.రేషన్ కార్డు, పేరుతో కుటుంబ సభ్యులకు ఎలాంటి లింకులు పెట్టవద్దని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపచేయాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ ఇంకా సరిగా అమలు కాలేదని ఎప్పుడు మాఫీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.కుటుంబంలో ఎంత మంది రుణం తీసుకున్న సరే షరతులు లేకుండా రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రైతుబంధుకు బదులు రైతు భరోసా సాయం ఎకరాకు పదిహేను వేలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం నేటికీ దాన్ని అమలు చేయలేదని,వెంటనే ప్రభుత్వం రైతు భరోసా అకౌంట్లు డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఆదుకుంటామని చెప్పి నేటికీ రైతులను ఆదుకున్న పాపాన పోలేదని వెంటనే తక్షణ సాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పండగ పూట కూడా పస్తులు ఉంటున్న మిషన్ భగీరథ కార్మికులు



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కూసుమంచి మండలం పాలేరులో మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కుసుమంచి మండలంలోని కార్మికులు పాలేరు మరియు గురువాయాగుడెం ప్లాంట్ లలో పనిచేస్తున్న కార్మికులు తమ మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని త్రాగు నీటి సరఫరా నిలిపివేసి ధర్నా నిర్వహించడం జరిగింది.యల్, మరియు టీ కంపెనీ యాజమాన్యం మరియు మిషన్ భగీరథ అధికారులు స్పందించి తమ మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేసేంతవరకు విధులకు హాజరు కామని కార్మికులు తెలియజేయడం జరిగింది. దీని వలన కూసుమంచి మండలంలోని 60 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది.

## ముజాయితిపురం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన పుల్లూరు ప్రభాకర్

■ అభినందనలు వ్యక్తం చేసిన సిపిఎం జిల్లా

కార్యవర్గ సభ్యులు బండి రమేష్

**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల పరిధిలోని ముజాయితీపురం గ్రామ సిపిఎం నూతన కార్యదర్శిగా ఎన్నికైన పుల్లూరు ప్రభాకర్ ను కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన వీరబోయిన నాగయ్య,లను బుధవారం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన సిపిఎం మండల శాఖ కార్యదర్శులు మండల కమిటీ సభ్యుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,షేక్ బషీరుద్దీన్ ,సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,పద్మనాభుల సుధాకర్, కొత్తపల్లి వెంకన్న, వెగినాటి వెంకట్రావు,అభినందించి మండలంలో పార్టీ విస్తరణ కొరకు కృషి చేయాలని తెలియజేశారు.




## పేదరికం లేని ప్రపంచాన్ని కోరుకున్న విశ్వ మానవుడు చేగువేరా

■ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

■ ప్రపంచ యూత్ ఐకాన్ చేగువేరా

ఆశయాల కోసం ఉద్యమిద్దాం

■ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పేదరికంలేని ప్రపంచాన్ని కోరుకున్న విశ్వ మానవుడు చేగువేరా అని ఆయన ఆశయాలను ముందు తీసుకెళ్లేందుకు యువతను బిగించాలి అని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు.స్థానిక తిరుమలాయపాలెం మండలం గజ్జల వెంకటయ్య భవనంలో చేగువేరా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దిండు మంగపతి అధ్యక్షుడు జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కేవలం 39 సంవత్సరాల వయసులో ఈ ప్రపంచంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని,దానికి కారణమైన పెట్టుబడారి సమాజం సామ్రాజ్యవాదం నశించాలని పోరాటం చేసి అమరుడైన గొప్ప విప్లవ కాలు చేగువేరా అని ఆయన అన్నారు. ప్రపంచ యూత్ ఐకాన్ గా చేగువేరా ఉన్నారని,ఈ ప్రపంచంలో ఎవరికి ఇల్లంతా పేరు ప్రఖ్యాతలు చేగువేరాకు రావడానికి కారణం ఆయన త్యాగమనని ఆయన అన్నారు. అట్లాంటి వీరుడి చరిత్రను నేటి యువత చదువుకొని ప్రజా ఉద్యమాలలో ముందుండాలని అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి దాసరి మహేందర్ మాట్లాడుతూ.. చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలని, నిరుద్యోగం పేదరికం ఆకలి చావుల పైన పోరాటాలు చేయాలని అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శీను, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు బింగి రమేష్ వేగినాటి వెంకట్రావు, డివైఎఫ్ఐ నాయకులు కోట ఉపేందర్ రెడ్డి,నిరసన వెంకటేష్, స్వామి,వెంకన్న,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.